వ్యవసాయేతర భూములను గుర్తించాలి

- ఆర్డీవో శ్రీనువాసులు

కల్వకుర్తి, జనవరి 17 : రైతు భరోసా పథకానికి సాగుకు యోగ్యం కానీ భూములను గుర్తించేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించాలని అధికారులకు ఆర్డీవో శ్రీను అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం కల్వకుర్తి మండలం మార్చాలలో రెవెన్యూ అధికారులు అర్హులను ఎంపిక చేస్తున్న సర్వేను శుక్రవారం ఆర్డీవో పరిశీలించారు. సర్వే విషయమై అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

కల్వకుర్తి : రెవెన్యూ అధికారులతో మాట్లాడుతున్న ఆర్డీవో శ్రీను

వెల్దండలో..

వెల్దండ, జనవరి 17 : రైతు భరోసా పథకం అమలులో భాగంగా శుక్రవారం మండల రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో వెల్దండ మండలం గుండాల వద్ద వ్యవసాయేతర భూముల సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేను కల్వకుర్తి ఆర్డీవో శ్రీనివాసులు పరిశీలించారు. కాలనీలుగా మారిన అన్ని రకాల భూములు, రియల్ ఎస్టేట్, లే అవుట్లు, రోడ్లుగా మారిన భూములు పరిశ్రమలు, గోదాములు, మైనింగ్‌కు వినియోగిస్తున్న భూముల వివరాలు సేకరించాలని ఆయన పేర్కొన్నారు. రాళ్లు రప్పలు, గుట్టలతో నిండి సాగుకు అనువుగా లేని భూములను గుర్తించాలని సూచించారు. సర్వే పకడ్బందీగా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ కార్తీక్‌కుమార్, ఆర్ఐ శంకర్, ఏఈవోలు సురేశ్‌గౌడ్, విజయలక్ష్మి, ప్రత్యేకాధికారి ఉన్నారు.

రైతు భరోసాకు భూముల పరిశీలన

వంగూరు, జనవరి 17 : ప్రభుత్వం ఈనెల 26 నుంచి రైతులకు రైతు భరోసా అందించనున్న నేపథ్యంలో మండలంలోని వివిధ గ్రామాల్లో అధికారులు భూములను పరిశీలిస్తున్నారు. ఆరు టీం సభ్యులతో ప్రతి గ్రామంలో వాడుకలోలేని భూమిని వెంచర్, ఫంక్షన్ హాల్స్, మిల్లులు ఇతర వ్యవసాయేతర భూముల వివరాలను సేకరిస్తున్నారు. వంగూరు మండల కేంద్రంలో శుక్రవారం విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేసిన స్థలంతోపాటు వ్యవసాయేతర భూములను డీటీ వెంకటరమణ పరిశీలించారు. ఈ సందర్భంగా డీటీ మాట్లాడుతూ ఈనెల 20 వరకు ప్రతి గ్రామంలో వ్యవసాయేతర భూములను పరిశీలించి 21 నుంచి 26 వరకు ప్రతి గ్రామంలో గ్రామసభలు పెట్టి తొలగించిన భూముల వివరాలను వెల్లడిస్తామన్నారు. కార్యక్రమంలో ఏఈవో సృజన, జూనియర్ అసిస్టెంట్ సంతోష్ పాల్గొన్నారు.

చారకొండలో..

చారకొండ, జనవరి 17 : రైతు భరోసా పథకానికి సాగుకు యోగ్యం కానీ భూములను గుర్తించేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించాలని అధికారులకు ఏడీఏ కిరణ్ సూచించారు. శుక్రవారం మండలంలోని సిరుసనగండ్ల, గోకారం, జూపల్లి గ్రామాల్లో రైతు భరోసా కోసం చేపట్టిన సర్వేను ఏవో తనుజరాజుతో కలిసి పరిశీలించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలకు అర్హులను గుర్తించేందుకు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సిరుసనగండ్లలో 19, జూపల్లిలో 70, గోకారంలో 4 ఎకరాలను సాగుకు యోగ్యం కానీ భూములను గుర్తించినట్లు వివరించారు. కార్యక్రమం లో సీనియర్ అసిస్టెంట్ శ్రీనునాయక్, ఆర్ఐ లు భరత్‌గౌడ్, రామకృష్ణ, ఏఈవోలు వంశీ, సుష్మ, మహేశ్వరి, రైతులు పాల్గొన్నారు.

అమ్రాబాద్‌లో..

అమ్రాబాద్, జనవరి 17 : మండలకేంద్రంలో ప్రత్యేకాధికారి రజినీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లసర్వే శుక్రవారం నిర్వహించారు. ప్రజాపాలనలో ఇండ్లకోసం దరఖాస్తు చేసుకున్న వారిని ఎంపిక చేసేందుకు సర్వే నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా రైతుభరోసా, రేషన్‌కార్డులపై అడిగి తెలుసుకున్నారు. సర్వేలో ఎంపీడీవో జగదీశ్వర్, మల్లేశ్ పాల్గొన్నారు.

రైతు భరోసా కోసం సర్వే

తిమ్మాజిపేట/ఊర్కొండ, జనవరి 17 : తిమ్మాజిపేట, ఊర్కొండ మండలాల్లో రైతు భరోసా కోసం ఆయా మండలాల అధికారులు గ్రామాల్లో శుక్రవారం క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. ప్రధానంగా రైతులు తమ పొలాల్లో వేసుకున్న పౌల్ట్రీ ఫాంలు, పండ్లతోటల పెంపకం, ఇండ్ల నిర్మాణాలు, ఇతర వాణిజ్యా అవసరాలకు ఉపయోగించడంలాంటి వివరాలను నమోదు చేస్తున్నారు. ఆయా మండలాల్లోని తాసీల్దార్, ఎంపీడీవో, ఎంపీవో, ఏవో నేతృత్వంలోని బృందాలు వివిధ గ్రామాల్లో పూర్తిగా సాగు చేసే భూములకు రైతు బరోసా వచ్చే అవకాశం ఉందని అవకాశం ఉందని, దీని కోసం పరిశీలన చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఊర్కొండ మండలంలోని బొమ్మరాజుపల్లిలో నిర్వహిస్తున్న రైతుబరోసా పథకంలో భాగంగా సేద్యం చేయని బీడు భూములు, గుట్టలను తాసీల్దార్ రాంకోటి, ఎంపీవో లక్ష్మణ్ నాయక్ సర్వేలో భాగంగా పరిశీలించారు. కార్యక్రమంలో ఊర్కొండ తాసీల్దార్ రాంకోటి, గ్రామాల ఏఈవోలు ఆంజనేయులు, సురేశ్ పాల్గొన్నారు.

వంగూరు సబ్ స్టేషన్ స్థలాన్ని తన డీటీ వెంకటరమణ

చారకొండ : సిరుసనగండ్లలో రైతులతో మాట్లాడుతున్న ఏడీఏ కిరణ్

వెల్దండ : వ్యవసాయేతర భూముల సర్వేను పరిశీలిస్తున్న అధికారులు

భవన నిర్మాణానికి స్థల పరిశీలన

స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ, కలెక్టర్

నాగర్‌కర్నూల్, జనవరి 17 : ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణానికి శుక్రవారం ఎమ్మెల్యే కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి, కలెక్టర్ సంతోష్‌తో కలిసి స్థలాన్ని పరిశీలించారు. నాగర్‌కర్నూల్ సమీపంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులోని సర్వే నెంబర్ 368 భూమిలో ఇందిరా మహిళాశక్తి భవన నిర్మాణం చేపట్టడానికి సంబంధించి భూమిని రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీరాజ్, డీఆర్డీవోఏ అధికారులతో ప్రాథమిక స్థాయిలో పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ మహిళల సాధికారత, ఆర్థిక స్వావలంబన, సామాజిక పురోగతి కోసం కీలకమైన చర్య అన్నారు. మహిళలకు శిక్షణ, ఉపాధి అవకాశాలు, సామాజిక చైతన్యం కల్పించే ఈ ప్రాజెక్టు జిల్లాలో మహిళా సాధికారత దిశగా ఒక కొత్త దారిని చూపించనుందన్నారు. మహిళా అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ప్రత్యే క చొరవలను కొనియాడారు. మహిళా శక్తి ఈ భవనాన్ని ఒక వేదికగా ఉపయోగించి మహిళలు తమ సామర్థ్యాలను మరింత పెంచుకుంటూ వారి జీవితాలను మెరుగు పరుచుకునేలా చేసే అవకాశాలు ఏర్పడతాయని, ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత మహిళలు ఈ భవనంలో నిర్వహించే కార్యక్రమాల్లో పాల్గొని వారి సామాజిక, ఆర్థిక అభివృద్ధికి దహదం చేస్తాయన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడు తూ రాష్ట్రంలో మహిళా సాధికారత పెంపొందించే దిశగా ఇందిరా మహిళా శక్తి భవనాలు నిర్మిస్తున్నట్లు చెప్పారు.

పరిశ్రమలతోనే గ్రామాలు అభివృద్ధి

- అదనపు కలెక్టర్ అమరేందర్

గోదల్‌లో మైనింగ్ పనులను ప్రజాభిసేకరణలో పాల్గొన్న అమరేందర్

బల్మూరు, జనవరి 17 : గ్రామాలు అభివృద్ధి చెందాలంటే పరిశ్రమలను ఆహ్వానించాలని ఆదనపు కలెక్టర్ అమరేందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని గోదల్ గ్రామంలో రవళి హెక్టార్ భూమిలో మైనింగ్ పనుల కోసం కాలుష్య నియంత్రణ మండలి హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయం సేకరణ నిర్వహించారు. గ్రామానికి పరిశ్రమలు రావడంతో రోడ్లు, నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందన్నారు. ఎక్కువగా మంది ప్రజలకు మైనింగ్ పనులను చేయాలని, గ్రామంలోని యువకులకు ఉపాధి కల్పించాలని కోరారు. ఇద్దరు మాత్రం మైనింగ్ పనులను చేయడంతో పక్షులకు, ఆరోగ్యపరంగా ఇబ్బందులుంటాయని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఎన్‌జీవోలు కాలుష్యానికి ఇబ్బందులు లేకుండా పనులను చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజాభిసేకరణలో ప్రజల అభిప్రాయలను కేంద్ర ప్రభుత్వానికి పంపించి తదపరి కార్యాచరణ వెల్లడిస్తామన్నారు. కార్యక్రమంలో అధికారులు సురేశ్, ఎన్‌జీవోలు పాల్గొన్నారు. అనంతరం ఆయన రైతుభరోసా కార్యక్రమంలో పాలిశెట్టిపల్లి, గోదల్ శివారులో సాగుచేస్తున్న భూములకు రైతుభరోసా ఇవ్వడం జరుగుతుందని ఆయన సూచించారు. కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో రాఘవులు, ఏవో నరేశ్, ఎంపీవో నర్సిరెడ్డి, గ్రామస్తులు జగదీశ్వర్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, రమణగౌడ్, ప్రతాప్‌రెడ్డి, సజ్జు, అల్వాల్‌రెడ్డి, అర్జున్, సునీల్‌రెడ్డి, గోపిరెడ్డి తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

కల్వకుర్తి, జనవరి 17 : కల్వకుర్తి మున్సిపాలిటీలోని వివిధ కాలనీల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శుక్రవారం మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంతో కలిసి ఎమ్మెల్యే నారాయణరెడ్డి శంకుస్థాపనలు చేశారు. మున్సిపాలిటీ నిధులతో కొనుగోలు చేసిన ముస్లీం పరమపద వాహనం, ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నళ్లకు ప్రారంభోత్సవం చేశారు. కార్యక్రమంలో బాలాజీసింగ్, కౌన్సిలర్లు సూర్యప్రకాశ్‌రావు, కిశోర్‌రెడ్డి, సైదులు, శ్రీశైలం, మధు పాల్గొన్నారు.

గోపాల్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి

ఎస్సైకి వినతిపత్రం అందజేస్తున్న మాదిగ ఐక్యవేదిక నాయకులు

అచ్చంపేట టౌన్, జనవరి 17 : కులం పేరుతో దూషించిన గోపాల్‌రెడ్డిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని ఎస్సై రమేశ్‌కు శుక్రవారం మాదిగ ఐక్యవేదిక సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాదిగఐక్య వేదిక సంఘం సభ్యుడు శంకర్‌మాదిగ మాట్లాడుతూ ఈనెల15న అచ్చంపేటలోని భ్రమరాంబ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రభ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు సతీసమేతంగా వచ్చిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజును ఆలయం ఎదుట పోలీసులు అడ్డుకున్నారు. అదే సమయంలో పల్కపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకుడు గోపాల్‌రెడ్డి ఆలయంలో నుంచి బయటికి వస్తూ గువ్వలపై దాడిచేసి మాదిగ కులస్తుడవు నీకు ఇక్కడ ఏమి పని అని దాడి చేస్తూ దుర్భాషలాడిన అతడిపై ఎస్సీ, ఎస్టీ చట్ట ప్రకారం కేసు నమోదు చేసి చ ర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందజేశా రు. గత ప్రభుత్వ హయాంలో తన పదేండ్ల కా లంలో అచ్చంపేటలో ఎమ్మెల్యేగా వుండి పురాతన భ్రమరాంబ ఆలయం పునర్నిర్మించడం కోసం రూ.లక్షలు ఖర్చు చేసి ఆలయాన్ని అభివృద్ధి చేయడం జరిగిందని గుర్తుచేశారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు సతీసమేతంగా గుడిలోనికి రానివ్వకుండా అ డ్డుకోవడం సమంజసం కాదని తెలిపారు. మాజీ ఎమ్మెల్యేను దూషించిన గోపాల్‌రెడ్డిపై చట్టరీత్యా కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఎస్సైని కోరారు. కార్యక్రమంలో మాదిగ ఐక్యవేదిక నాయకులు ఉల్పర శ్రీరాములు, బుద్దుల కృష్ణ, కొంకి విజయ్, పానుగంటి కరుణాకర్, ముడి తిరుపతయ్య, సీమోను, బుద్దులశంకర్, ప్రభాకర్, పరశురాములు, ఒగ్గు బాలరాజు, గుద్దేటి ఆంజనేయులు, సొట మ హేశ్, రాము, వినోద్, అంజి, బుద్దుల పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.

18న హజ్ శిక్షణా శిబిరం

- హజ్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు షేక్ ఫరీద్ అహ్మద్

నాగర్‌కర్నూల్‌టౌన్, జనవరి 17 : జిల్లా కేంద్రంలో ఈనెల 18వ తేదీన రూబి గార్డెన్‌లో హజ్ శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు హజ్ సొసైటి జిల్లా అధ్యక్షుడు షేక్ ఫరీద్‌అహ్మద్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని హజ్ యాత్రికులు ఈ శిక్షణా శిబిరాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఇస్లామిక్ ఆధ్యాత్మిక గురువులు కౌరంపేట్ మదరసా బాధ్యులు, జమా మజీద్ ఖతీబ్ తస్లిం అన్సారి హజ్ యాత్రలో అవలంబించాల్సిన పద్ధతులను వివరిస్తారని పేర్కొన్నారు. ఎంపికైన హజ్ యాత్రికులు అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్, నాగర్‌కర్నూల్‌కు చెందిన వారు ఉదయం 10 గంటలకు శ్రీపురం రోడ్డులో గల రూబి గార్డెన్‌లో నిర్వహించే శిబిరానికి హాజరుకావాలని కోరారు.

ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి

డీఈవో రమేశ్‌కుమార్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

నాగర్‌కర్నూల్ రూరల్, జనవరి 17 : విద్యార్థులు అన్ని రకాల సామర్థ్యాలను చేరుకునే విధంగా ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేయాలని డీఈవో రమేశ్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన ధర్మ టీచర్స్ యూనిటీ క్యాలెండర్–2025ను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులే చదువుతున్నారని వారి భవిష్యత్ అంతా ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉన్నదని దానిని దృష్టిలో పెట్టుకుని ఉపాధ్యాయులు పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో ధర్మ టీచర్స్ యూనిటీ జిల్లా అధ్యక్షుడు నిరంజన్, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, గౌరవ అధ్యక్షుడు జానయ్య, నోడల్ అధికారి కుర్మయ్య, అకాడమిక్ మానిటర్ ఆఫీసర్ షఫీద్దీన్, సెక్టోరియల్ అధికారి వెంకటయ్య, మురళి, ఉపాధ్యక్షుడు అర్జున్, కోశాధికారి సైదులు, కార్యవర్గ సభ్యులు తిరుపతయ్య, పరశురాములు, వెంకటయ్య, రాకేశ్, మహేశ్, సుదర్శన్, బాలయ్య, రాము పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నాగర్‌కర్నూల్ రూరల్, జనవరి 17 : జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తా సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు నాగర్‌కర్నూల్ ఏడీఈ ఆపరేషన్స్ శ్రీనివాస్ శుక్రవారం పేర్కొన్నారు. శనివారం ఉదయం 8:30గంటల నుంచి 10:30గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తామని తెలిపారు. 220/132/11కేవీ సబ్‌స్టేషన్, నాగర్‌కర్నూల్ మండలంలోని 33/11కేవీ సబ్ స్టేషన్‌లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. మండలంలోని గ్రామాలతోపాటు పట్టణంలో కూడా విద్యుత్ సరఫరా ఉండదు. అలాగే తెలకపల్లి, తాడూరు, బిజినేపల్లి మండలాల పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏడీఈ తెలిపారు. 33/11కేవీ సబ్ స్టేషన్ పరిధిలోని నాగర్‌కర్నూల్ టౌన్, కుమ్మెర, కొల్లాపూర్ ఎక్స్ రోడ్డు, పులిజాల, మంతటి, పెద్దముద్దునూర్, బిజినేపల్లి, నందివడ్డెమాన్, యంగంపల్లి, మేడిపూర్, ఐతోల్, నక్కలపల్లి, పెద్దకార్పాముల గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఈ పరిధిలోని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

యువత అసమానతలపై పోరాడాలి

నాగర్‌కర్నూల్‌టౌన్, జనవరి 17 : చెగువేరా స్ఫూర్తితో యువత సమాజంలోని అసమానతలపై పోరాడాలని కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం చెగువేరా వలంటరీ సొసైటీ నూతన సంవత్సరం 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో యువత కీలకపాత్ర పోషించాలని పేర్కొన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యం చేరే దిశగా యువత అడుగులు వేయాలని సూచించారు.

కార్యక్రమంలో సభ్యులు భాస్కర్, మధు, శ్రీను, రవి, సురేశ్, జగదీశ్, నాగరా జు, శివ, హన్మంత్, శివకృష్ణ, మల్లేశ్, నాగేంద్ర బాబు, నాయకుల, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

Before the Hon'ble Arbitrator /
Dy. Registrar of Chits at Mahabubnagar
ARB. Claim No.273 of 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS
BR. Mahabubnagar ... Disputant
And
Mohammed Sameer and others ... Opponents
To
NOTICE
1) Mohammed Sameer S/o Khaja Moinuddin, aged 44 years, Occ: Hospital Owner at Nagarkurnool, R/o H.No.15-111/28/A/1, Teachers Colony, Nagarkurnool town and Dist.CellNo. 9505999271.
2) Md. Mathin S/o Md.Khaja Moinuddin, aged 28 years, Occ: Kirana Shop at Kalwa kurthy, R/o H.No.18-147/A, Vegetable Market, Kalwakurthy Vg.& Mdl. Nagarkurnool Dist Cell.8341667929
3) Md. Khaja S/o Md. Sulthan, aged 40 years, Occ: Fruits Godown, R/o H.No.10-102, Ramnagar Colony, Nagarkurnool town and Dist Cell.No. 7981177038. ..Opponents No.1 to 3
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on 25-01-2025 at 11-30A.M. for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.
"By the order of the Arbitrator"
Mahabubnagar
S. MALLA REDDY Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415

బాధితురాలికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వెల్దండ, జనవరి 17 : మండలంలోని బండోన్‌పల్లికి చెందిన జానకమ్మ దవాఖాన ఖర్చుల కోసం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నది. రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి సహకరించడంతో ప్రభుత్వం ద్వారా రూ.16వేలు మంజూరయ్యాయి. దీంతో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు ఆనంద్, మాజీ సర్పంచ్ అంజయ్య బాధితురాలికి చెక్కు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నిరంజన్, లింగం, శ్రీనివాస్‌రెడ్డి, రవికుమార్, కొండల్, లక్ష్మయ్య ఉన్నారు.

టీబీ పరీక్షలు

అమ్రాబాద్, జనవరి 17 : మండలంలోని మన్ననూర్‌లో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిక్షయ్ వందరోజుల కార్యక్రమం లో భాగంగా శుక్రవారం మండలంలోని మ న్ననూర్‌లో టీబీ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యపరీక్షలను నిర్వహించి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

తాను మరణించినా..
మరో ఇద్దరి జీవితాల్లో వెలుగు

పద్మమ్మ(ఫైల్)

నాగర్‌కర్నూల్ రూరల్, జనవరి 17 : తాను మరణించినా మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపారు నాగర్‌కర్నూల్‌కు చెందిన పోతమంచి పద్మమ్మ. శుక్రవారం ఉదయం అనారోగ్యంతో పద్మమ్మ మృతిచెందారు. కాగా, కుటుంబ సభ్యులు ఆమె కళ్లను మరో ఇద్దరికి దానం చేసేందుకు ముందుకొచ్చి జిల్లా కంటి వైద్యాధికారి బాలాజీ దృష్టికి తీసుకొచ్చారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి స్వరాజ్యలక్ష్మి, డాక్టర్ వెంకటదాస్ సహకారంతో మహబూబ్‌నగర్ నుంచి ఐ డొనేషన్ అధికారి శివకుమార్‌ను పలిపించి పద్మమ్మ కార్నియాలను కుటుంబ సమక్షంలో సేకరించారు. ఈ సందర్భంగా పద్మమ్మ భర్త కృష్ణంరాజు, కుమారులు శ్రీనివాస్, నర్సింహరాజు, రాంప్రసాద్, కూతుర్లు రేణుకాదేవి, గాయత్రిలను వైద్యాధికారులు అభినందించారు. కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

LIC
We are Hiring
ప్రభుత్వరంగ సంస్థ అయిన LIC సంస్థలో
LIC సంస్థ నుండి
కెరియర్ ఏజెంట్ల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాము
అర్హత: 10th పాస్
స్టైపెండ్: నెలకు 7,000+ ఆకర్షణీయమైన కమీషన్
సదుపాయాలు: మెడిక్లైమ్, గ్రాట్యూటీ, గ్రూప్ ఇన్సూరెన్స్ & ఇతర సదుపాయాలు
వయస్సు: 21 సం. లు నిండి ఉండాలి.
Cell: 7337069988, 9440238948

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

అర్హులందరికీ కొత్త రేషన్‌కార్డులు

- ఎంపీడీవో ఆంజనేయులు

తాడూరు : దరఖాస్తులను పరిశీలిస్తున్న ఎంపీడీవో ఆంజనేయులు

తాడూరు, జనవరి 17 : మండల కేంద్రంతోపాటు మండలంలోని గ్రామాల్లో ప్రభుత్వం నూతన రేషన్‌కార్డుల కోసం ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న వారందరినీ సర్వే చేసి అర్హులందరికీ తప్పనిసరిగా నూతన రేషన్ కార్డులు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో ఆంజనేయులు సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం మండలంలోని మేడిపూర్, గోవిందాయపల్లి, ఐతోల్ గ్రామాల్లో రైతు భరోసా సర్వేతోపాటు నూతన రేషన్‌కార్డుల కోసం ఏర్పాటు చేసిన కమిటీల ద్వారా రేషన్‌కార్డుల ఎంక్వైరీ పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం కొత్త రేషన్‌కార్డుల కోసం సర్వే నిర్వహిస్తున్నామని తెలిపారు. రేషన్‌కార్డుల సర్వేకు సంబంధించి పంచాయతీ కార్యదర్శులు దరఖాస్తుదారుని ఇంటికి వచ్చి పరిశీలించడం జరుగుతుందన్నారు.

అర్హులకే రేషన్ కార్డులు ఇవ్వాలి

దోమలపెంట, జనవరి 17 : నూతన రేషన్ కార్డుల కోసం జరుగుతున్న సర్వే పూర్తిగా తప్పుల తడకగా ఉన్నదని మాజీ వార్డు మెంబర్ బొంతుల పార్థసారధి యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో అర్హులకు ప్రభుత్వ సరుకులు అందని పరిస్థితి నెలకొన్నదన్నారు. సర్వే చేసిన వారు నిజమైన పేదలను పక్కకు పెట్టి వారి ఇష్టానుసారం.. ఎవరు నచ్చితే వారి పేర్లు.. గ్రామంలో లేకుండా ఇతర ప్రాంతాల్లో ఉన్న వారి పేర్లతో జాబితా తయారు చేశారని వాపోయాడు. ఇది పూర్తిగా తప్పు అని.. అధికారులు స్పందించి జాబితాను రద్దు చేసి మరోసారి నిష్పక్షపాతంగా సర్వే చేపట్టి అర్హులైన పేదలను గుర్తించాలని డిమాండ్ చేశారు. అలా అయితేనే నిజమైన పేదలకు లబ్ధి చేకూరుతుందన్నారు.

రుణాలు చెల్లించాలి

బిజినేపల్లి, జనవరి 17: మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని డ్వామా పీడీ ఓబులేశ్ అన్నారు. శుక్రవారం బిజినేపల్లిలోని ఐకేపీ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. మండలానికి రూ.42లక్షల వడ్డీ లేని రు ణాలు వచ్చాయన్నారు. మహిళా సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలు చెల్లించి కొత్త రుణాలు పొందాలన్నారు. అదేవిధంగా పాఠశాల విద్యార్థుల బట్టలకు సంబంధించిన డ బ్బులను కూడా త్వరలో అందజేస్తామన్నా రు. కార్యక్రమంలో ఏపీఎం రజిత ఉన్నారు.

సింగోటంలో కిక్కిరిసిన జనం

కొల్లాపూర్‌రూరల్, జనవరి 17 : మండలంలోని సింగోటంలో వెలిసిన లక్ష్మీనర్సింహ స్వామి రథోత్సవాన్ని నిర్వహించారు. స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం నిర్వహించిన లక్ష్మీనర్సింహ స్వామి రథోత్సవానికి తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. బ్రహ్మోత్సవాలకు మంత్రి జూపల్లి కృష్ణారావు, కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి, కలెక్టర్ సంతోష్, ఆయా శాఖాల అధికారులు హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సురభి లక్ష్మీఆదిత్య లక్ష్మణరావు, స్థానిక నాయకులు ఎల్లేని సుధాకర్ రావు, డాక్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

గోపాల్‌రెడ్డిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

అమ్రాబాద్, జనవరి 17 : ఈ నెల 15వ తేదీన ప్రభోత్సవంలో భాగంగా భ్రమరాంబ ఆలయం దగ్గర మాజీఎమ్మెల్యే గువ్వ ల బాలరాజును కులంపేరుతో దూషించి దుర్భాషలాడిన గోపాల్‌రెడ్డిపై మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్టేషన్‌లో హెచ్‌సీ చంద్రశేఖర్‌రెడ్డికి శుక్రవారం ఫిర్యాదు చేశారు. మాజీఎమ్మెల్యేను కులంపేరుతో దూషించడం సరికాదని తక్షణమే గోపాల్‌రెడ్డిపై ఎస్సీ ఎస్టీ కేసు నమోదుచేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో మల్లేశ్, వెంకటేశ్, రవి, రేణయ్య, గోపాల్, జగన్, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

కల్లు దుకాణం తనిఖీ చేసిన ఎక్సైజ్ అధికారులు

కల్లు దుకాణంలో శాంపిళ్లను సేకరిస్తున్న ఎక్సైజ్ అధికారులు

బిజినేపల్లి, జనవరి 17: మండలంలోని లట్టుపల్లిలో కల్లు దుకాణాన్ని శుక్రవారం ఎక్సైజ్ శాఖ అధికారులు తనిఖీ చేశారు. సీఐ కళ్యాణ్ తెలిపిన కథనం మేరకు గురువారం కల్లు సీసాలో మృతి చెందిన పాము బయటపడడంతో క్షేత్రస్థాయిలో దుకాణాన్ని తనిఖీ చేసినట్లు తెలిపారు. దుకాణాన్ని సీజ్ చేసి శాంపిళ్లను సేకరించి పరీక్ష నిమిత్తం పంపించినట్లు వెల్లడించారు. ఫలితాలు వెల్లడైన తర్వాత నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామన్నారు. తనిఖీల్లో ఎక్సైజ్ ఎస్సై సతీశ్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

నవోదయ పాఠశాలను సందర్శించిన డీఈవో

బిజినేపల్లి, జనవరి 17: మండలంలోని వట్టెం జవహర్ నవోదయ పాఠశాలను జిల్లా విద్యాధికారి రమేశ్‌కుమార్ శుక్రవారం సందర్శించారు. విద్యార్థులకు అందుతున్న బోధన వసతులు, కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో అమలవుతున్న పాఠ్యాంశాల వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. స్టోర్‌రూమ్‌లో భద్ర పరిచిన బియ్యం, నిత్యావసర సరుకులను పరిశీలించారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భాస్కర్‌కుమార్, భాస్కరాచారి ఉన్నారు.